ప్రజాశక్తి
సోమవారం 15 ఏప్రిల్ 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నేటి నుంచి చేపల వేట నిషేధం..!

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో మత్స్యసందప రక్షణ కోసం నేటి నుంచి జూన్ 14 వరకు సముద్రంలో చేపల వేటను ప్రభుత్వం నిషేధించింది. మరబోట్లు ఉన్నవారు, మత్స్యకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మత్స్యశాఖ అధికారులు కోరారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 16 వేల మంది మత్స్యకారులను గతంలో గుర్తించారు. ఆయా కేంద్రాల్లో మత్స్యకారులు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాల్సి వస్తుందని జెడి తెలిపారు. 61 రోజుల పాటు సముద్రంలో చేపల వేటను నిషేధించిన అధికారులు, వారికి ప్రతి నెలా చెల్లించాల్సిన పరిహారం విషయంలో నోరు మెదపడం లేదు. ఎన్నికలు జరుగుతున్నందున కొత్త ప్రభుత్వం వచ్చేవరకు పరిహారం అంతేనా ? అనే అనుమానం కలుగుతోంది. రెండు నెలల పాటు సముద్రాన్ని నమ్ముకున్న మత్స్యకారులు జీవనన భృతిపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని పరిహారం చెల్లించాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

-జూన్ 14 వరకు 61 రోజులు నో ఎంట్రీ
-మత్స్యకారుల పరిహారం ప్రశ్నార్థకం



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సముద్ర జలాల్లో మత్స్యసందపను అభివృద్ధి చేసుకునేందకు ప్రతేడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు రెండు నెలల చేపల వేటను నిషేధిస్తారు. దేశ వ్యాపితంగా ఎపి, బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. సముద్ర జలాల్లో యాంత్రిక పడవలు, మోటర్ బోట్లు, ద్వార జరిపే చేపల వేటను నేటి నుంచి జూన్ 14 వరకు సుమారు 61 రోజులు నిషేధం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ 81ని విడుదల చేసింది. సముద్రంలో వివిధ రకాల చేపలు, రొయ్యల జాతులు సంతానోత్పత్తి చేస్తాయి. తల్లి చేపలు, రొయ్యలను పరిరక్షించుకోవడం తోపాటు, వాటి సంతతిని కాపాడుకోడానికి ప్రభుత్వం నిషేధం చేశారు. ఈ ఉత్తర్వులతో నేటి నుంచి జిల్లాలోని 181 కిలో మీటర్ల పరిధిలోని సముద్ర తీరంలో పడవులు, మేకనైజ్డ్ మోటర్ బోట్లు వంటివి ఉపయోగించకూడదు. ఒకవేళ ఎవరైనా చేపల వేట చేస్తే 1995 సెక్షన్ (4) కింద శిక్షార్హులు. వాటి బోట్లను, మత్స్యసంపదను స్వాధీనం చేసుకోవడం తోపాటు, ఆపరాధ రుసుం తోపాటు డీజిల్ రాయితీని రద్దు చేస్తారు. ఈ ఉత్తర్వులు అమలు చేయడానికి ఇప్పటికే జిల్లాలోని మత్స్యశాఖ , కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ

పరిహారం ఇవ్వకుంటే ఎలా ..

కె.సంజీవయ్య మైపాడు పట్టపుపాళెం



ప్రతేడాది వేట నిషేధిత సమయంలో ప్రభుత్వం నెలకి రూ.10 వేలు, బియ్యం పంపిణీ చేస్తుంది. ఈ ఏడాది ఎన్నికలపై చెబుతున్నారు. రోజు వేటకు వెళితేనే కుటుంబాన్ని పోషించుకుంటాం. ప్రభుత్వం మరింత ఎక్కువ సాయం అందించాల్సి ఉంటుంది. ఇది కాకుండా ఇస్తారో లేదో తెలియడం లేదు. పరిహారం ఇవ్వకపోతే ఇబ్బందులు పడతాం. ప్రభుత్వం వెంటనే మాకు అందించే సాయం ఇవ్వాలి.

వేటపైనే జీవిస్తున్నాం..

ఎ.శ్యాంకుమార్ మైపాడు



మా కుటుంబం మొత్తం చేపల వేటపై ఆధార పడి జీవిస్తుంది. వెంటనే సాయం చేస్తే ఉపయోగం ఉంటుంది. అలా కాకుండా మళ్లీ ఇస్తాం, ఎన్నికల తరువాత చూస్తాం అంటే కుదరదు. ఇదే ఆర్థిక సాయం, బియ్యం వల్ల కొంత ఇబ్బందులు తప్పుతాయి. ఇది ఏమాత్రమూ సరిపోవడం లేదు. పెంచాలని కోరుతుంటే ఉన్నదే ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కొత్త ప్రభుత్వం వస్తే చూస్తామంటే కుదరదు ప్రతేడాదిలాగే ఇవ్వాలి.



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఎం . హరినారాయణన్

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజలందరూ సమాన హక్కులతో సంతోషముగా జీవించాలన్న అంబేద్కర్ ఆశయ సాధనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఆదివారం నగరంలోని వి ఆర్ సి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతావని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప మహనీయుడు, రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. ▶ 2లో

టిడిపి ఇంటింటి ప్రచారం



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు 18వ వార్డు, సిపిఐ కార్యాలయం, కోటారెడ్డి హాస్పిటల్ ఎదురువైపు ప్రాంతాల్లో కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోరుతూ ఆదివారం ఆయన భార్య సౌజన్య బిజెపి, జనసేన నాయకులు తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో విశేష సేవలు అందించిన ఇంటూరి నాగేశ్వరరావుని ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కందుకూరు నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లేపల్లి ప్రసాదరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షులు నగర జై కష్ణ, టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ ఈదర రవణమ్మ, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరరావు, గనిపినేని మల్లికార్జున, నాగరాజ్ సింగ్, ఉన్నం పిచ్చయ్య, ముట్టే రామారావు, కాకుమాని శ్రీనివాసులు, కాకుమాని ఆంజనేయులు, అత్తోట మాల్యాద్రి, పిడికిటి రఘు, షేక్ ఫాజిల్, షేక్ కాలేషా, షేక్ భాషావలి, సయ్యద్ సుల్తాన్, షేక్ హర్షద్, సంగా పాండురంగారావు ఉన్నారు.


లౌకికతత్వాన్ని కాపాడుకోవాలి : విటపు ▶ 8లో

జీతాలు ఇవ్వండి మహాప్రభో.. ▶ 3లో

చిల్లర రాజకీయాలు మానుకోండి..! ▶ 3లో

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సిఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందని వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కుమారుడు లక్ష్మీనారాయణ చెప్పారు .ఆదివారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య వైసీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, సర్పంచులు లక్ష్మీనరసింహం వంటేల శ్రీనివాసులు, డబ్బుగొట్టు మల్లికార్జున, వైసిపి నాయ కులు కొలికి కొండలరావు మలిరెడ్డి నరసింహారెడ్డి, బక్క ముత్తుల ఓంకారం, ఉట్లపల్లి శ్రీనివాసులు, బట్టరుశెట్టి రాఘవ నాయుడు, కిలారి సురేంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న దృశ్యం

సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలోని విక్రమ్ సింహ పురి యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రెండో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వి.నరేంద్ర మాట్లాడుతూ జిల్లాలోని విఎస్‌యు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 29 నాటికి ముగిశాయన్నారు. .సెమిస్టర్ పరీక్ష విధానానికి సంబంధించి ఆరు నెలలకి ఒక సెమిస్టర్ పరీక్ష నిర్వహించాలన్న నిబంధన ఉందన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగిన సెమిస్టర్ పరీక్షలు ముగిసిన తర్వాత కనీసం సమయం లేకుండా ఏప్రిల్ 25వ తారీకు నుంచి యూనివర్సిటీ వారు రెండో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం దారుణ మన్నారు .రెండో సెమిస్టర్ పరీక్షల తేదీని వాయిదా వేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు..



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

అగ్నిమాపక సేవల వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా అగ్నిమాపక శాఖా ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆ శాఖ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం జిల్లా అగ్నిమాపక అధికారి వాకా శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ముంబయి పోర్టులోని విక్టోరియా డాక్ వద్ద 1944 ఏప్రిల్ 14వ తేదిన చోటు చేసుకున్న భారీ అగ్నిప్రమాదం, ఈ ఘటనలో ప్రాణాలను కోల్పోయిన వారిని స్మరించుకుంటూ ప్రతి ఏడాది అగ్నిమాపక సేవల వారోత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వారోత్సవాల కార్యక్రమంలో ముందుగా విధి నిర్వహ ణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఘన నివాళి అర్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్. వేణుగోపాలరావు, ఫైర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచదేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. . 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించుకోవడం మనందరికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్. లవన్న,ఐటిడిఏ పిఓ మందా రాణి,సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి, వెంకటయ్య, పిడీ హౌసింగ్ నాగరాజు,ఏపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ఐసిడిఎస్ పిడి హేనా సుజాన్,సమాచార శాఖ డిడి సదారావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి చేపల వేట నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులకు నేవీ అధికారులకు గస్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

పరిహారం ప్రశ్నార్థకమేనా..!

జిల్లాలోని 181 కిలో మీటర్ల సముద్ర తీరంలో సుమారు 90 వేల మంది మత్స్యకారులున్నారు. వీరంతా సముద్రంలో వేటకు వెళ్లి, చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్నారు. నేటి నుంచి 61 రోజులు వేట చేయని కారణంగా మత్స్యకార కుటుంబాలు ఇబ్బందులు పడతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతేడాది ఈ సీజన్‌లో మరబోట్లు, మోటర్ బోట్ల ఉన్నవారి కుటుంబాలకు ప్రతి నెలా రూ.10 వేలు నగదు, బియ్యం సరఫరా చేస్తారు. ఇప్పటికే సుమారు 16 వేల మంది బోటు కలిగిన యజమానులు రిజిష్టర్ చేసుకున్నారు. నేటి నుంచి ల్యాండింగ్ సెంటర్లు వద్ద మోటరైజ్‌డ్, నాన్ మోటరైజడ్ కలిగిన మత్స్యకారులు పడవ రిజిస్ట్రేషన్ పత్రాలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్‌లు, జెరాక్స్ కాఫీలు అందజేసి రిజిష్టర్ చేయించుకోవాల్సి వస్తుంది. ప్రతేడాది ఏప్రిల్‌లో ఒక్కో బోటుకు పరిహారం అందజేస్తారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతుండడంతో పరిహారం విషయంలో అధికారులు నోరు మెదపడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాలేదని అధికారులు చెబుతున్నారు. మే 13న పోలింగ్ జరిగిన తరువాత, జూన్ 4 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. అప్పటి వరకు పరిహారం ఇచ్చే అవకాశాలు లేవని ప్రచారం సాగుతోంది. ప్రతేడాది జరిగే ఇలాంటి కార్యక్రమాలకు ఎన్నికల కోడ్ అమలు చేయడం పట్ల మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది జరగకపోతే తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడతాయని చెబుతున్నారు. మత్స్యశాఖ అధికారులు మాత్రం కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత పరిహారం అందిస్తామని చెబుతున్నారు.

సిఎంపై రాళ్లదాడి హేయం



వి. కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - లింగసముద్రం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద వాళ్ల జరిగిన రాళ్లదాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని లింగసముద్రం మండలం జెసిఎస్ కన్వీనర్ వరికూటి కష్ణారెడ్డి, వైసిపి నాయకులు వెన్నపూస కొండారెడ్డి అన్నారు. స్థానిక లింగసముద్రంలో కష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. పజాస్వామ్య వ్యవస్థలు ఇలాంటి దాడులు ప్రోత్సహించకూడదన్నారు. ఇలాంటివి జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

జగన్ పై దాడి ప్రతిపక్షాల కుట్ర

సిఎం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన దాడి సరికాదని ఇటువంటి దాడులను ఎవరు ప్రోత్సహించకూడదని , దాడికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని లింగసముద్రం మండల వైసిపి కన్వీనర్ పి. తిరుపతి రెడ్డి అన్నారు. లింగ సముద్రం గ్రామంలో వైసిపి కార్యాలయం వద్ద ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు . రాళ్లదాడిని ఖండించారు. కో ఆప్షన్ సభ్యులు షేక్.షఫీ, పూరిమెట్ల శ్రీను, బట్టరుశెట్టిరాఘవ నాయుడు,గారపాటి మహేంద్ర, కిలారి సురేంద్ర,కొమ్మి.పోతులూరయ్య, దగ్గు వెంకటేశ్వర్లు,మాచేపల్లి మాల్యాద్రి,మట్లే మాల్యాద్రి,మట్లే వేణు పుచ్చకాయల.సురేష్,హరీష్ , గోగుల అంజిబాబు,స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి కన్వీనర్ తిరుపతిరెడ్డి

మద్యం బాటిళ్లు పట్టివేత

ఉలవపాడు

కరేడు పంచాయతీ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ము తున్నా గాజుల పల్లి రమణమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద 12 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఉలవపాడు ఎస్సై బాజిరెడ్డి తెలిపారు. ఆమెపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేస్తామని తెలిపారు.

వైసిపి డ్రామాలను నమ్మొద్దు

కందుకూరు :శనివారం రాత్రి జగన్ పై రాయి దాడి జరగడం, అది చంద్రబాబు చేయించినట్లు వైసిపి అండ్ నీలిమీడియా ప్రచారం చేయడాన్ని చూసి జనం తెగ నవ్వుకుంటున్నారని టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. 2019 ఎన్నికల్లో విశాఖలో కోడి కత్తి డ్రామా ఆడి సానుభూతి పొందారని, . వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను చంద్రబాబు చేయించినట్లుగా సొంత మీడియాలో రాయించి ప్రజలను నమ్మించారని, మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగబోతుండగా, ఐప్యాక్ ఐడియాతో ఈసారి రాయితో దాడి కి ప్లాన్ చేశారని విమర్శించారు. ఇటు వంటి డ్రామాలను ప్రజలు నమ్మరని తెలిపారు.

కూలీలపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

పెత్తందార్ల దాడిలో గాయాల పాలై కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోగుల చెన్నకేశవులు (పచ్చి పొగాకు ముఠామేస్త్రి) పంబ ఇందిరమ్మలను వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు ఆసుపత్రికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. దాడికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఠామేస్త్రి గోగుల చెన్నయ్య మాట్లాడుతూ మేము ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చాకు పొగాకులో తల మునకలై ఉంటామని, తమకు పొగాకు యజమానులు నీటి సౌకర్యం కోసం ఒక మోటారు దగ్గర నీళ్ల పట్టుకోమని అవకాశం ఇచ్చారన్నారు. అక్కడ నీటి అవసరాలు తీర్చుకుంటున్నామని నాయకులకు తెలిపారు. నీళ్ల పట్టుకెళ్లే సందర్భంలో కొంత నీరు వృథాగా పోతుందని, దీనిని ఆసరాగా చేసుకొని పల్లపోతు ప్రసాదు, పల్లపోతు కొండయ్య అనే అనే పెత్తందారులు, రోడ్డుమీద మీరు నీళ్ల పోనిస్తారా అని తమపై గొడవకు వచ్చారన్నారు. . తాము ఎంత చెప్పినా వినకుండా తమను కులం పేరుతో దూషించి కర్రతో దాడిచేశారన్నారు. గోగుల చెన్నకేశవులు పంబ ఇందిరమ్మ బోరున విలపిస్తూ నాయకులకు వివరించారు.తమను కొట్టడానికి ప్రధాన కారణం రైతులు అటు ఇటు వెళ్లే సందర్భంలోతాము లేచి నిలబడాలని, కక్షగట్టి తమపై దాడి జరిపారని తెలిపారు.



పెత్తందారుల దాడిలో గాయపడిన కూలీలను పరామర్శిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మేము ఎక్కడో అద్దంకి ప్రాంతం నుంచి పనులు లేక లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామానికి వలస వచ్చామన్నారు. .కులం పేరుతో తిట్టి దళితులపై దాడి చేసిన ప్రసాదు, కొండయ్య లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు ,జివిబి కుమారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున, దళితులపై దాడి జరగడం అవమానం. దళితులకు చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ అవి ఏమాత్రం కూడా అమలుకు నోచుకోవట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పల్లపోతు ప్రసాదు,కొండయ్యలను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని బాధితుల బాధ్యత దళితులకు తగు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు ,జివిబి కుమారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బాధితులను పరామర్శించిన వాళ్లతో పాటు పంబ హనుమంతరావు గోగుల నారాయణ ఉన్నారు.

పలుచోట్ల అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు



వలేటివారిపాలెంలో..

వలేటివారిపాలెం : టిడిపి కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రగడ శ్రీనివాసులు అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఓలేటి మధు గుప్తా ఆంజనేయులు వలేటి నరసింహం మాధవ సాదు చెన్నకేశవులు గుడల భాస్కర్ గుత్త మహేశ్వరరావు పాల్గొన్నారు.

లింగసముద్రం : లింగసముద్రం పంచాయతీలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని లింగసముద్రంలోని ప్రధాన రహదారుల్లో ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షఫీ, సచివాలయం కన్వీనర్ ఎం మాల్యాద్రి, పూరిమిట్ల శ్రీను, బట్టరుశెట్టి రాఘవ నాయుడు, గారపాటి మహేంద్ర,కిలారి సురేంద్ర పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. టిడిపి నేతలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పి మాల్యాద్రి మాజీ ఎంపీపీ పూ రిమెట్ల బాలకోటయ్య,టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి,గొల్లపల్లి వెంకటేశ్వర్లు జంపాల శివ మైలా కేశవరావు,ముసలయ్య, బాలకోటయ్య ఉన్నారు.

కందుకూరు : కొండికందుకూరు సచివాలయంలో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ బ్రహ్మయ్య మాట్లాడారు. సచివాలయ సెక్రటరీ ఘట్టమనేని రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ సాగర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో.. టిడిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ఉన్నారు.



కందుకూరులో..

ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో.. డాక్టర్ బిఆర్ అబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎంఆర్‌పిఎస్ నాయకులు నివాళి అర్పించారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసులు మాట్లాడారు. నాయకులు సాంసోను, నరేష్ నవీన్, రాజేష్ సైమన్ కిషోర్ మరియన్, హనోక్ సామ్యేలు ప్రీతం ప్రణయ్ దాదా ఉన్నారు.

సిపిఎం అద్వర్యంలో : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కార్యదర్శి ఎస్సీ గౌస్ పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు టి వెంకట్రావు, ఎం పద్మ ,సిఐటియు పట్టణ కార్యదర్శి డి రామ్మూర్తి డిఎం రాయుడు పాల్గొన్నారు.

ఉలవపాడులో : అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు మండల పరిధిలో గ్రామ వాడవాడల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉలవపాడు లో అంబేద్కర్ విగ్రహానికి భారీ పూలమాలలు విద్యుత్ అలంకరణతో అలంకరించారు. . మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కరేడులోని మార్కెట్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడ్లూరు :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు గుడ్లూరు గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఎం, సిఐటియు ,మాల మహానాడు, మాదిగ దండోరా ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గంగోలు మాల్యాద్రి అధ్యక్షత వహించాడు. ఐద్వా మండల కార్యదర్శి సుంకర విజయలక్ష్మి బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు ఎం జాలయ్య ,ఉపాధ్యాయుడు కే కుటుంబరావు, తాడితోటి రవి ప్రసంగించారు. సిపిఎం నాయకులు గుత్తి స్టాలిన్, దామకష్ణయ్య, కొమరగిరి అంజయ్య ,ఎం వెంకటేశ్వర్లు ,పొట్లూరు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జి కష్ణ, సింగయ్య బీసీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



గుడ్లూరులో..

జీతాలు ఇవ్వండి మహాప్రభో..!

ప్రాధేయపడుతున్న విఓఎలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సంఘ సభ్యుల కుటుంబాల జీవనోపాధులను పెంచి వారి జీవన ప్రమాణస్థాయిని పెంచడం ద్వారా పేదరిక నిర్మూలన సాధించాలన్న ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తు న్న సిబ్బందికి జీతాలు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటుండడం విచారకరం.. వివరాల్లోకి వెళితే...వైఎస్ఆర్ క్రాంతి పథకంలో విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ (విఓఏ)లకు గత నాలుగు నెలల



నుంచి ప్రభుత్వం నుంచి జీతాలు విడుదల కావడం లేదు. జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యి మంది వరకు విఓఎలు పనిచేస్తున్నారు. ఈ మేరకు 25-30 మంది విఓఏలు మండల సంఘ మిత్ర కింద పని చేస్తున్నారు. ఒకొక్క విఓఏకు నెలకు ఎనిమిది వేల రూ పాయల వంతున వేతనాన్ని ప్రభుత్వం మంజూరు చేస్తుంది. గత నాలుగు నెలలుగా జనవరి నుంచి ఈ నెల వరకు వి ఓ ఏలకు జీతాలు అందలేదు. దాంతో విఓఏలు ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి. విఒఎలు ప్రతి నెలా వేతనాల కోసం ఎదురు చూడడం, పడకపోతే నిరాశకు గురికావడం అనేది నిత్యకృత్యమై పోయింది. తమ జీతాలు ఎప్పుడు విడుదల అవుతాయి అనే విషయం పై అధికారులకు తెలియని పరిస్థితి ఏర్పడిందని విఒఎలు వాపోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో విఒఎలు అవినీతి అక్ర మాలకు పాల్పడే అవకాశాలున్నాయి. ఒక వేళ అదే గనుక జరిగితే అందుకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి ఉంది. ఎందుకంటే విఒఎలకు జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదు కాబట్టి. దాంతో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని యుద్ధప్రాతిపదికన జీతాలు విడుదల చేయాలని విఒఎలు విజ్ఞప్తి చేస్తున్నారు.

టిడిపిలోకి వలసలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తుండడంతో ఆదరించేందుకు టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరుకు చెందిన కొత్త మస్తానయ్య, కొత్త తులసి వారి మిత్రబృందం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రకాల అభివృద్ధి చెందుతుందన్నారు. పెంచిన పింఛన్లను ఇంటింటికి అందించడమే కాకుండా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువలేనిదని రోజు రోజుకు టిడిపికి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఏ ఇంటికి వెళ్లిన ఆప్యాయంగా పలకరిస్తూ మా నాయకుడు నువ్వేనని చెబుతుండడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిడిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్.సి. సెల్ అధికార ప్రతినిధి మాతంగి కష్ణ, స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, టీడీపీ నాయకులు పిగిలం నరేష్, బ్రహ్మా రెడ్డి, షేక్ కరీముల్లా, బాలకష్ణ యాదవ్, గుంటగాని అశోక్, రేగుంట మణి, తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-విడవలూరు

రామతీర్థం పంచాయతీ వైసీపీ పార్టీ నుంచి 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో ఆదివారం చేరారు. వైఎస్ జగన్ అనే రాక్షసుడు నుంచి రాష్ట్రానికి విముక్తి కలగాలని భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబుబాబు నాయకత్వం ఉండాలని వైసిపి పార్టీ వీడుతున్నట్టుగా తెలిపారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కంటేపల్లి, రామదాసుకండ్రిగ, గొలగమూడి గ్రామాలకు చెందిన పలువురు ఆదివారం నెల్లూరులోని వేదయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజా యాదవ్, పార్థసారథి నాయుడు, సత్తార్ సాహెబ్, గోపాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులతో సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థికి మద్దతుగా చేనేతల ఆత్మీయ సమావేశం మండల పరిధిలోని లేగుంటపాడు విపిఆర్ గెస్ట్ హౌస్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వారు చేనేతలకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజక వర్గం లోని చేనేతల కోసం షాపింగ్ కాంప్లెక్స్ కట్టించి వారికి అండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో చేనేతలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు పట్టణంలోని సీతాపోలయ్య భవనంలో సిపిఎం కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు అనంతరం పార్టీ పొత్తులతో నాయకులు, కార్యకర్తలు చర్చించుకున్నారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు జక్కా శేషమ్మ, గుంజి దయాకర్, మారుబోయిన సుబ్బారావు, ఎస్‌కె బాబు, తదితర కార్యకర్తలు, పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోండి

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు మండలం, పోతిరెడ్డిపాలెం గ్రామంలో చిల్లర రాజకీయాలు మానుకోవాలని గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి కి ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు బోధన చేశారు. వివరాలు లోకి వెళ్తే ఆదివారం తిరుమురు అశోక్ రెడ్డి నాయకత్వంలో, ఎస్.కె సందాని బాషా సారథ్యంలో ముస్లిం మైనార్టీకి సంబంధించిన 20



మాట్లాడుతున్న నాయకులు

కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారిలో కొందరిని గ్రామ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి మర్యాదపూర్వకంగా మాట్లాడాలని చెప్పి ఇంటికి పిలిచి వారికి బలవంతన వైసిపి కండువా కప్పి ఫొటో తీసి వాటిని అన్ని గ్రూపుల్లో పెట్టగా వారు వెనువెంటనే అశోక్ రెడ్డి నివాసానికి వెళ్లి సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన ఎంపిటిసి సభ్యులు యద్దలపూడి నాగరాజు మేమున్నాం అని ఎటువంటి బెదిరింపులకు భయపడవద్దని బరోసా ఇచ్చి తెలుగుదేశం గెలుపునకు అందరం కలిసి కృషి చేస్తామని తెలిపారు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మెప్పుకోసం ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయొద్దని మరోసారి గ్రామ సర్పంచికి హెచ్చరికలు జారీ చేశారు

దౌర్జన్యం చేశారని ఫిర్యాదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దౌర్జన్యానికి పాల్పడిన ఘటనపై ఫిర్యాదు అందిందని పోలీసులు శని వారం తెలిపారు. బాధితుడు రాధాకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు... మండలంలోని సాలిపేట గ్రామానికి చెందిన పచ్చినూలు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ఇంటి స్థలంలోని మట్టిని దౌర్జన్యంగా తరలించాడని, అదేమని అడిగితే అసభ్య పదజాలంతో దుషించడమే కాకుండా దిక్కున్న చోట చెప్పుకోమని దాడి చేసేందుకు ప్రయత్నం చేశాడని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన మట్టిని దౌర్జన్యంగా తరలించడమే కాకుండా, బెదిరింపులకు పాల్పడుతున్న వెంకటేశ్వర్లును విచారించి, న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గంలో అలుపెరుగని ప్రచారం చేస్తున్నారు. రోజుకు రెండు మండలాల్లో ప్రచారం చేస్తూ మరోవైపు నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆదివారం విడవలూరు మండలం, గాడిదలదిన్నె పంచాయతీ పరిధిలో ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా ఆమెకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందించి ఓటు అభ్యర్థించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఏమేం చేస్తారో వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గాడిదలదిన్నె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అద్భుతమైన విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజల సహకారంతో నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేగా తాను గెలిస్తే ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. గిరిజన కాలనీలు, హరిజనవాడలో ఇళ్ల స్థలాల సమస్య, డ్రెయినేజీ కాలువలు, పెన్నా సమస్య, కరెంటు స్తంభాలు, మంచి నీటి పైపులు అనేకం ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ప్రచారంలో కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మా కుటుంబం మొత్తం మిమల్నే నమ్ముకొని ఉంది. 24 గంటలు మీకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నాను. మీ ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఇలాగే ఉండి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 28వ డివిజన్, ఆర్.ఎస్.ఎన్. కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నాడని, 24 గంటలు ప్రజలమధ్యనే నెల్లూరు రూరల్ లోనే ఉంటానన్నారు. నా కుటుంబం మొత్తం మిమ్మల్నే నమ్ముకొని ఉందని మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాపై ఇలానే ఉండాలన్నారు.మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్న.. ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ప్రస్తుతం వైసీపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయొద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలని ప్రజలను కోరారు.

రామదాసు కండ్రిగలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని రామదాసుకండ్రిగ గ్రామాల్లో ఆదివారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మద్దతుగా సోమిరెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి సోమిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి శృతి రెడ్డి

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని చౌటపాలెం పంచాయతీ ఎర్రగుంట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని సోమిరెడ్డి శృతి రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమిరెడ్డికి మద్దతుగా నిలిచి మే 13న జరిగే ఎన్నికల్లో సోమిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని అగ్ని మాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్స వాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అగ్ని మాపక కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, ఎస్ఐ జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కరపత్రాలు గోడ ప్రతులను వైద్యాధికారి ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్లోని ప్రజలకు కరపత్రాలను అగ్నిమాపక సిబ్బంది పంపిణీ చేసి వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుగుతాయని అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ జాషువా తెలియజేశారు. గ్యాస్ సిలిండర్లలో మంటలు చెలరేగినప్పుడు ఎలా మంటలను ఎలా అదుపులోకి తీసుకురావాలో మాక్ డ్రిల్ నిర్వహించారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి

మైనంపాటి షణ్ముఖం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మైనంపాటి జగదీశ్ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక జెడ్‌పి హైస్కూలు సమీపాన ఆదివారం ప్రారంభించిన చలివేంద్రం వద్ద మైనంపాటి జగదీష్ మాట్లాడుతూ ప్రతియేటా తన తండ్రి జ్ఞాపకార్థం దేవుడు ఇలాగే ఇంకా మరెన్నో సేవా కార్యక్రమం చేసేలాగా నాకు ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఈ ఎండల తీవ్రత ఎదుర్కోవాలంటే మరెన్నో చలివేంద్రాలు పెట్టాలను కుంటున్నానన్నారు. కాబట్టి తనకున్న స్థోమతను బట్టి, ఇంకా కొన్ని చలివేంద్రాలు పెట్టి, ఎండ దాహాన్ని తీరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో జగదీశ్ సతీమణి మైనంపాటి మంజులవాణి, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి పాల్గొన్నారు.



టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం ఆనేమడుగు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దఎత్తున నాయకులు టిడిపిలో చేరారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో కొనంకి తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొనంకి రమణయ్య, పైడి గారయ్య, ఉప్పాల శ్రీనివాసులు, యు.శ్రీనివాసులు, పైడి చెన్నకేశవులు, తదితరులు భారీగా విచ్చేసి టిడిపిలో చేరారు. వీరికి నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి మంచితనం, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, కావలిని అభివృద్ధి చేయగలడన్న నమ్మకంతో టిడిపిలో చేరామన్నారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఏ కష్టం వచ్చినా తోడుగా, అండగా ఉంటానని తెలిపారు. చంద్రబాబు తప్ప ఈ రాష్ట్రాన్ని ఎవరూ అభివృద్ధి చేయలేరన్నారు. మహిళల గౌరవాన్ని పెంచిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, సంవత్సరానికి 3 సిలిండర్లు ఇవ్వడం, నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన కొత్తవారితో పాత వారు సమన్వయం చేసుకుంటూ, పార్టీని బలోపేతం చేసుకుంటూ టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు గ్రామంలోని శ్రీ అంకమ్మ మల్లెంకొండేశ్వర దేవాలయం లోఆదివారం అమ్మవారికి, స్వామి వారికి కోరెం మల్లికార్జున్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వెండి కిరీటాలు, కవచాలు ధారణ మహోత్సవం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు



కావలిలో...

ప్రజాశక్తి-కావలి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కుల వివక్షత నిర్మూలన రూపుమాపేందుకు, అనగరి వర్గాల ప్రజల హక్కుల కోసం దేశ పౌరులందరికీ ప్రాథమిక హక్కులు ఉండాలని తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. దేశ ప్రజలందరూ సమానంగా జీవించాలని కోరుకునే వారిని ప్రస్తుతం కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సూత్రాలకు తూట్లు పొడుస్తుందని, కార్మిక హక్కులను కాలరాస్తున్నదని రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు. రాజ్యాంగ మూలాలను దెబ్బతీస్తూ ఇది దేశానికే ప్రమాదమని ప్రజల హక్కులను కాలరాస్తుందని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు ప్రజలు నడుం బిగించాలన్నారు. మతోన్మాద పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య, జి మధుసూదన్ రావు, పి తిరుపాలు, బి కృష్ణయ్యతో పాటు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో యువత ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. పొట్టేళ్ల హరిబాబు, నాగరాజు, నరేష్ శివ, ఇమ్మి, కిరణ్, సాయగణేష్, ఖలీల్, కొత్తూరు యువసేన తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో దళిత గిరిజన ఐక్యవేదిక వ్యవస్థాపకుడు ఎలీషాకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ, దళిత నాయకులు జాషువా, తిరుపతయ్య, కిరణ్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు ఎంతో ఆదర్శనీయమని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ పరిధిలోని ఎంజిఆర్ బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు ఘన నివాళులర్పించారు. మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, ఐ వి రమణారెడ్డి, రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లపనేని రాజేంద్ర, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, తోడేటి మణి, కౌన్సిలర్ మహబూబ్ బాషా, కొండా స్వరూపరాణి, రాజశేఖర్, రామయ్య తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సమకాలిన సమాజానికి బాటలు వేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గండిపాలెం రోడ్డులోని అంబేద్కర్ భవనంలో ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, ఎపి ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్దాని, ఉప సర్పంచ్ ముర్తుజా, ఎంఎ సలీం, ఉప్పుటూరి శ్రీను, పెంచలయ్య, ఆర్ శీను, ఏడుకొండలు, హజరత్తయ్య, నానాజీ సామ్రాట్ రాజా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : అణగారిన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం పలువురు ఘన నివాళు లర్పించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి బకీరు జాషువా, పుల్లాయపల్లి సర్పంచ్ కల్లూరి శ్యామల దేవి, కృష్ణారెడ్డి పలు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్‌సి ఎస్‌టి వర్గాల లాఆఫీసర్ కాకి శ్రీనివాసులు, ప్రజా సంఘ నాయకులు కలివేల ఎలీషా, సత్తెనపల్లి శ్రీరాములు, రమణ రావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు బాల గురవయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : పీడిత ప్రజల విముక్తి ప్రదాత నవ చైతన్యాన్నికి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మండలంలోని 9వ మైలు అంబేద్కర్ కాలనీలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమనికి రాజు, కోటయ్య, నారయణ, వినోద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : భారత రాజ్యాంగ నిర్మాత బి.అర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపీకృష్ణ, కళాశాల జాతీయ సేవ పథకం కార్యనిర్వహణ అధికారి డాక్టర్ ఎం.కిషన్ తేజ్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారిణి కుమారి, ఎం.కమలప్రియ, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు అధ్యపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ జయంతి వేడుకలు టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చంద్ర ఉమామహేశ్వరరావు, చంద్ర వెంకయ్య, జెడ్‌పిటిసి నాగేంద్ర, బాల గురవారెడ్డి, పోక మహేష్, శ్రీకాంత్ యాదవ్, నూతలపాటి వెంకటనారాయణ, నూనె ప్రసాద్, నందిపాటి ఆరోను, కొనిగిపోగు వెంగయ్య, అరుణ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా దళిత నాయకులు బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే చెన్నంపల్లి గ్రామంలో ఆదర్శ సేవాసంస్థ చైర్మన్ బక్క ఆదయ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వంతో పాటు సాంఘిక ఆర్థిక రాజకీయ సమన్యాయం చేసేందుకు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, పిలికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కాలం బుజ్జిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, తిరుపతినాయుడు, మధు, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీ రామస్వామి పాలెం అంబేద్కర్ యువసేన గ్రౌండ్‌లో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం శిబిరంలో సుమారు 25 మందికి పైగానే మంది పాల్గొన్నారు. అందులో ముగ్గురు మహిళలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచి గండూరు మంజుల పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గండూరి శ్రీనివాసులు, గడ్డం రమేష్, పేరాబత్తిన సుధాకరు, అంబేద్కర్ ఇండియన్ మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ బత్తుల రవిచంద్ర, పేరా బత్తిన నవీన్, మహేష్, గడ్డం చరణ్, గంజి జయరామ్, పర్రి శ్రీనివాసులు అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, దళితుల ఆరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కలిగిరి మండలం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కలిగిరి అంబేద్కర్ నగర్‌లో ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలం లోని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులున్నారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కావలి పట్టణం ట్రంక్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి కావలి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి నివాళులర్పించారు. ఆదివారం పెద్ద ఎత్తున విచ్చేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి గజమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశ సమగ్ర అభివృద్ధికి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.

ప్రజాశక్తి-కావలి : లైఫ్‌లైన్ ఫౌండేషన్ స్థాపించి, 5 రాష్ట్రాలలో అత్యవసర కేసులకు రక్తదాతల ను సమీకరించడంతో పాటు, అంబేద్కర్ జయంతి సందర్భంగా లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ 50వ సారి రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ మేనేజర్ ప్రసాద్, మధు సూర్య, గుడ్‌హార్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు సాయికుమార్, కలాం ట్రస్ట్ సమన్వయకర్త సాయి తేజ, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం కావలి బార్ అసోసియేషన్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి, జయంతిని కావలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాటా సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కావలి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మిట్టసల జయప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ బాబు, సి.హెచ్.సునీల్ బాబు, జాయింట్ సెక్రెటరీ జి.ప్రసాద్, ట్రెజరర్ టి.అభిషేక్, న్యాయవాదులు జి.నగేష్ బాబు, ఎస్‌వి రాజేంద్రప్రసాద్, టి.మల్లికార్జున రావు, పి.శ్రీనివాసమూర్తి, కె.బాలాజీ, ఎల్.హజరత్ రెడ్డి, మంగళగిరి బాబు, పి.రమణ రెడ్డి, నరహరి శ్రీనివాసులు, అభిసాగర్, ఎ.ఎస్. నరసింహరావు, జి.రామకృష్ణ శర్మ, ఎ.శేషు ప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఆదివారం కావలి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న భారతరత్న డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఎం.ఆర్.పి.ఎస్., ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపోతల వెంకటేశ్వర్లు, ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొప్పర్తి కొండయ్యమాదిగ, ఎం.ఎల్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడపేరుకొండయ్య మాదిగ, ఎంఇఎఫ్ గౌరవ అధ్యక్షులు ఓ సుధాకర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా మహిళా అధ్యక్షురాలు గారా జానకి మాల, ఎంఆర్‌పిఎస్ టౌన్ అధ్యక్షుడు మంద మహేష్ మాదిగ, శశి మాదిగ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఆదివారం ఉదయం కావలి ఏరియా ఆసుపత్రి వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాది సమక్షేమ సంఘం నెల్లూరు జిల్లా చైర్మన్ రాపూరు కష్ణయ్య, రాపూరు రాధమ్మ చెలంచెర్ల కలుగొళమ్మ ప్రసాద్, యానాది గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు రాజమౌళి, శివశంకర్, ఎంఇఒ కత్తి రవికుమార్, సుగ్రీవులు, కనకారావు, హరీ, శివాజీ, మనోహర్, లోకేష్, ఆర్‌టిసి టి.ఐ. రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఒ హజరత్తయ్య, ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జి నల్లిపోగు అంకయ్య మాదిగ, చాబోలు గ్రామంలోడాక్టర్ రెవరెండ్ డేనియల్, మంచాల కొండయ్య, తిరుపతి, చినబాబు, రాజ్ కిరణ్ రవికుమార్ సుధాకర్ సతీష్ వెంకటాద్రి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆత్మకూరు నియోజకవర్గ బిట్ ఒన్ ఇన్‌ఛార్జి బొద్దుకూరి మహేష్ మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు కన్నెమరకల తిరుపతి మాదిగ, మంద నరేంద్ర మాదిగ, కుంటా చిన్నయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి : బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం కావలి ట్రంక్ రోడ్డులోని విగ్రహానికి కావలి టౌన్ అధ్యక్షుడు పొబ్బ సాయి అధ్యక్షతన నాయకులు, వీరమహిళల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ పూలమాల వేసి వారికిజోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వీరమహిళలు కొప్పుల లక్ష్మి, ఇంటూరు ప్రసన్న, ఇంటూరు గోపిక, సంధ్య, పద్మ సాహితీ, హెలెన్ గీతిక, గుసిపల్లి వెంకయ్య, క్రిష్ణయ్య, మస్తాన్, కొండయ్య, మురళి, బాలు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



సంచులు పంపిణీ చేస్తున్న జెవివి నాయకులు

గుడ్డ సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం కావలి పట్టణంలోని రైతు బజార్ సెంటర్‌లో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో "ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ" కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. చిత్రపటానికి డాక్టర్ బెజవాడ. రవికుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ.రవికుమార్, ముఖ్యఅతిథి డాక్టర్ పి.శివప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, పట్టణ కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా నాయకులు పాపిశెట్టి. జానకిరామ్, జి.కళ్యాణి, వేములపాటి. మాధవ, రైతుసంఘం నాయ కులు రావి మాల్యాద్రి, వ్యకాసం నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, సంయుక్త కార్యదర్శులు షేక్.ఖాదర్ భాషా, శ్రీకర్ల.వెంకయ్య, గాదిరెడ్డి. మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు బండి కోటి చలపతిరావు, కె.జాన్, ఎస్.స్వర్ణలత, జమున, ఎం.మాలకొండా రెడ్డి, ఎం.వి.ఎన్. ప్రసాద్ రావు, ఎస్.రమణయ్య, అమిరిశెట్టి. హజరతయ్య, బి.సి. నాయకులు రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని గద్దెదించడమే లక్ష్యం

ప్రజాశక్తి-అనంతసాగరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించడమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ మాట్లాడుతూ ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్, దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి లౌకిక రాజ్యాంగాన్ని రద్దు చేసి తమ మతతత్వ



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

రాజ్యాంగాన్ని అమలుచేసే ఆలోచనలో ఉందన్నారు. లౌకిక రాజ్యాంగం ఉండాలంటే జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వాన్ని దింపి లౌకికవాద పార్టీలయిన ఇండియా కూటమిని గెలిపించాల న్నారు. ఈ దేశంలో లౌకికవాద రాజ్యాంగాన్ని కాపాడుకొని, కేంద్రంలో లౌకికవాద ప్రభు త్వాన్ని ఏర్పాటు చేసుకోవడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, బిజెపి తొత్తుగా ఉన్న వైసిపిని ఓడించాలన్నారు. అనంతసాగరం ఎస్‌టి కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, సిపిఎం సభ్యులు జక్రయ్య, ఎస్‌డి సంధాని, నాగులూరు వెంకటేష్, అంజయ్య, బాలేష్, సిపిఎం సానుభూతిపరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

16వ తేదీన సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొప్పుల రాజు బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్‌భాషా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు, ఎంఎల్ఎ అభ్యర్థి సోము అనిల్‌కుమార్ రెడ్డి సాయంత్రం 5 గంటలకు బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు కూటమిలో ఐదు పార్టీల నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, సీతారాంపురం మండల కార్యదర్శి కోడె రమణయ్య, మండల కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ..



ప్రజాశక్తి-ఉదయగిరి : విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బస్టాండ్ సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మూలే వినయ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రభంజనం చూసి ఓర్వలేక టిడిపి వారు ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి మూల్యం చెల్లించుకుంటుందన్నారు. మండల కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్ రెడ్డి, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అశోక్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, సచివాలయ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ షంషేర్, నాయకులు పెంచలయ్య, తదితరులున్నారు.



మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

సిఎంకు ప్రజలే బుద్ధి చెబుతారు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆడే డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి దుయ్యబట్టారు. ఆదివారం మండలంలోని గంగపట్నం గ్రామంలో ఉమ్మడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంగపట్నం గ్రామస్తులు ప్రశాంతిరెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం గంగపట్నం గ్రామ వీధుల్లో పర్యటించారు. అనంతరం ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గంగపట్నం గ్రామంలో ఎక్కువగా ఆక్వా రంగం సాగు చేస్తుంటారనీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆక్వా రైతులకు పెద్దపీట వేస్తామని తెలిపారు. 2019లో వరదల దాటికి ఆక్వా రంగం కోట్ల రూపాయల నష్టపోతే ప్రభుత్వం ఆక్వా రైతులను పట్టించుకోకపోవడం ఎంతో బాధాకరమన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే గంగపట్నంలో సమస్యలన్నీ తీరుస్తామని తెలిపారు. మత్స్యకారుల వేటకు వెళ్లే బ్రిడ్జి కూలిపోతే ప్రభుత్వం ఇప్పటివరకు దానిని పట్టించుకోకపోవడం ఏమిటన్నారు. వైసిపి ప్రభుత్వం గంగపట్నంలో చేసిన అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదన్నారు. అనంతరం పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ సిఎంపై జరిగిన దాడిని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేర న్నారు. త్వరలో రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో మండ ల టిడిపి కన్వీనర్ రావెళ్ల వీరేందర్ నాయుడు, పార్టీ ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, పార్లమెంటరీ కార్యనిర్వాహణ కార్యదర్శి చెంచు కిషోర్, గుండాల కృష్ణ రెడ్డి, బొద్దుకూరు సుధాకర్, బొద్దుకూరు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండలి సమావేశాలు

ప్రజాశక్తి-మర్రిపాడు :



నెల్లూరులోని వ్యవసాయ పరి శోధన స్థానంలో ఉదయం 10 గంటలకు దక్షిణ మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశాలు జరుగు తుందని దక్షిణ మండల ప్రాం తీయ వ్యవసాయ పరిశోధన స్థానం తిరుపతి సహ సంచాలకులు డాక్టర్ సి.రమణ పేర్కొన్నారు. ఆర్ఎఆర్ ఎస్స్, తిరుపతి పరిధిలో ఐదు జిల్లాల (నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూర్, అన్నమయ్య) వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులు, గతేడాది క్షేత్ర స్థాయిలో గమనించిన అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ప్రశాంతి చైర్మన్‌గా వ్యవరిస్తారని, విస్తరణ సంచాలకులు డాక్టర్ కె ఎస్ ఎస్ నాయక్ హాజరవుతారని తెలిపారు. సమావేశాల్లో విశ్వవిద్యాలయం సభ్యులుగా కెవిఎ, డాట్, ఆర్ ఎ ఆర్ ఎస్ నుంచి శాస్త్రవేత్తలను ఎంపిక చేశామన్నారు. వీరితో పాటు వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, నూతన సాంకేతిక పద్ధతులు, స్వల్పకాలిక రకాలు, కొత్త వంగడాలపై తమ అనుభవాలు పంచుకుంటార న్నారు. పరిశోధన స్థానం తరపున పంపిణీ చేసిన మినీకిట్స్ ఫలితాలపై శాస్త్రవేత్తలు వివరిస్తార న్నారు. దానికి అనుగుణంగా వచ్చే సీజన్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.

17వ వార్డులో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రలో వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రిపై జరిగిన సంఘటనకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు సమాధానం చెప్పాలని, ఇప్పుడు ఎవరూ కూడా సంయమనం కోల్పోవద్దని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండ్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోసం తొలి నుంచి టిడిపి వారి నాయకులను, కార్యకర్తలను దాడులు చేయమని, రెచ్చగొట్టే విధంగా మాట్లాడమని, అవాస్తవాలు ప్రచారం చేయమని చెబుతూనే ఉన్నారన్నారు. సానుభూతి కోసం ఇలాంటి అకృత్యాలు చేయాల్సిన అగత్యం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని ప్రజలే గమనిస్తే జరిగిన దాడిలో ఒక్క అంగుళం కింద తగిలి ఉన్న కన్ను పోయేదని, పక్కకు తగిలి ఉంటే ప్రాణమే పోయేదని, దానిని బట్టి చూస్తే విసిరిన రాయి బయట నుంచి మాత్రమే వచ్చిందన్న విషయం స్పష్టమవు తుందన్నారు. ఈ దఫా జరిగే ఎన్నికల్లో అంతకు మించి ఫలితాన్ని తప్పక ఇస్తారని నమ్మకంగా చెబుతున్నామన్నారు. మున్సిపల్ పరిధిలోని 16, 17 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కడ ప్రజలు ఘన స్వాగతం పలుకారు. పలువురికి వైసిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.



టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు సర్పంచ్ చీలపోగు చామంచయ్య, వారి కుమారుడు ప్రసాద్, మరో 50 కుటుంబాలు, ఇర్లపాడు గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు యాదవ్, అలాగే పడమటి నాయుడుపల్లి గ్రామంలో వైసిపి నాయకులు గిన్నె వెంకటేశ్వర్లు, మన్నె కొండారెడ్డి, మాజీ ఎంపి కటారి రమణయ్య, పడచల శ్రీనివాసులు, పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా సాధికారత కన్వీనర్ నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాల వారు ఆదివారం నెల్లూరులోని ఆనం నివాసంలో ఎంఎల్ఎ అభ్యర్థి రామనారాయణ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత, నిరంతర సేవకుడు, ఆనం వెంట నడవాలని టిడిపిలో చేరినట్లు వాళ్లు తెలిపారు. గ్రామ నాయకులు ఆనంను శాలువాతో ఘనంగా సత్కరించారు.

బొల్లినేనిని కలిసిన కాకర్ల సురేష్

ప్రజాశక్తి-ఉదయగిరి



తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావును టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదివారం హైదరాబాదులో బొల్లినేని కాకర్ల సురేష్ కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎంఎల్ఎ అభ్యర్థినైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ప్రస్తుత రాజకీయాలపై కాసేపు చర్చించారు. నియోజకవర్గంలో టిడిపి గెలుపు తథ్యమని మీ కలయిక ప్రచారంతో ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎగా తమ గెలుపును అత్యధిక మెజార్టీతో గెలుపొంది చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని కోరారు.

'విజయ సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని రాచవారిపల్లిలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిర్వహించిన విజయ సంకల్ప యాత్రకు జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ నంబూరి రోశిరెడ్డి సొసైటీ అధ్యక్షులు కొంకల వేముల రెడ్డి ఆద్వర్యంలో మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఆదివారం దుత్తలూరు మండలంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి చేపట్టిన విజయసంకల్పయాత్ర జనసముద్రంగా మారి రాచవారిపల్లిలో వీధి వీధిన మహిళలు మంగళ హారతులు పూల స్వాగతంతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలను వారవలేక చంద్రబాబు పవన్ కళ్యాణ్ దాడికి దిగారని ఈ దాడిని ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన విషయమన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ఇళ్లల్లోని మహిళను జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ఈ విజయ సంకల్ప యాత్రకు రావడం జగన్ ముఖ్యమంత్రి అవ్వడానికి నిదర్శనమన్నారు. ప్రతి గడపలో మహిళలు జగనన్న అందించిన సంక్షేమ పథకాల అభివృద్ధిని వివరించడం సంతోషదాయకమన్నారు. ఆయన పథకాలే ఎంఎల్ఎగా తనను, ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని గెలిపిస్తాయన్నారు. గతంలో అనేక అబద్దాలు ఆడి మళ్లీ చంద్రబాబు నాయుడు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, జై సింహా రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తును గుర్తించాలి

ప్రజాశక్తి-కావలి



వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకం ఎలా ఉంది.. మళ్లీ వైసిపి వస్తే రాష్ట్ర భవిష్యత్ ఏమిటో గురువులు గుర్తించాలని కావలి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణ మండపంలో కావలి, ఉదయగిరి నియోజక వర్గాల్లోని ప్రయివేట్ పాఠశాలల, కాలేజీల ఉపాధ్యాయులు, అధ్యాపకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, ఉదయగిరి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను భవిష్యత్‌ను తీర్చిదిద్దే, సమాజహితం కోరే ఉపాధ్యాయులు, అధ్యాపకులు విజ్ఞతతో ఆలోచించి ఓటువేయాలని, చంద్రబాబు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి రావాలన్నా చంద్రబాబు రావాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, బిజెపి నేత గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం : కూటమి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలను గెలిపించాలని ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సోమశిల మాజీ ఎంపిటిసి వేగు పెంచలయ్య, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ఆదివారం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల పేర్లపై పోస్టాఫీసు నందు ప్రతి నెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బి సతీష్, సంస్థ సభ్యులు ఎమ్ వి ఎన్ ప్రసాదరావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథి డాక్టర్ బి.సతీష్ మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా 32మంది పిల్లల్ని సంరక్షించడం అభినందనీయమని తెలిపారు. తాము కూడా ఈ సంస్థ సభ్యులు చేరి ఒక బిడ్డకు సంరక్షణ అందిస్తూ ఉన్నామని తెలిపారు. అంతే కాకుండా గత నాలుగు సంవత్సరాలుగా సంస్థకు అవసరమైన సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. పిల్లల్ని అక్కున చేర్చుకుని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ పులి. షకీల - డాక్టర్ శ్రీధర్ రెడ్డి దంపతులకు, డాక్టర్.పార్థసారథి రాజు - డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి, డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, సామ్ సదాప్స్- అముద సదాప్స్ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవిలత దంపతులకు, డాక్టర్ పి పద్మజకి, బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్ - శకుంతల దంపతులకు, పాదర్తి.వెంకటేశ్వర్లు - ప్రమీల దంపతులకు, ఎమ్ నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు, సంయుక్త నృత్య కళానిలయం నాట్యా చారిణి గంగపట్నం లిఖితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : మండలంలోని అన్నగారిపాలెం పంచాయతీ వెంకటేశ్వర పాలెం మత్స్యకారులు సుమారు 200 కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం రాత్రి టిడిపికి గుడ్ బై చెప్పి వచ్చిన వీరికి కావలి ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఓట్లు లేని నాయకులుగా చలామణీ అయ్యే వారు ఇద్దరు ముగ్గురు తమ పార్టీని వదిలిపోతే తమ పార్టీకి ఎలాంటి నష్టం లేదనీ ఇలా వందలాది మంది ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం మళ్లీ రావాలని బలంగా కోరుకుంటూ వైసిపిలో చేరడం శుభపరిణామంగా తెలిపారు. కోడూరు రామచంద్రయ్య, బత్తని తాతయ్య, వాయిల పాపారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మత్స్యకారులను అభినందించారు.

సునీతకు సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిల గ్రామంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం మాజీ ఎంపిటిసి టిడిపి సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య నివాసంలో అధ్యక్షురాలు మునగపాటి సునీతను యోగు దంపతులు ఘనంగా సన్మానించారు. హిల్ కాలనీలోని రాజకీయ పరిస్థితులు గురించి యోగు పెంచలయ్యతో ఆమె చర్చించారు. మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు మునగపాటి సుబ్బరాజు, జిల్లా తెలుగు యువత ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు చల్లా నర్సారెడ్డి, సోమశిల నాయకులు గువ్వల పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, పొంగూరు మురళి, పోకల శ్రీనివాసులు రెడ్డి, కొప్పాల నరసింహులు, జంజం నారా యణ, ముక్కు నాగరత్నం, పార్థసారధి నాయుడు, అబ్దుల్ రహమాన్, ఉదయగిరి శ్రీకాంత్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి -కావలి : రంజాన్ పండుగను పురస్కరించుకుని జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఆదివారం ముసునూరులోని మదరసాలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశం శాంతి సామరస్యాల స్థాపన, మానవ సమానత్వం, సోదర భావం, ఉపవాసాల ముఖ్య ఉద్దేశం మానవాళిని చెడు నుంచి దూరంగా ఉంచటమే శాంతి సహనాలను పెంపొందించడమే, అని వక్తలు మహమ్మద్ ముస్లిం, షేక్ ఇస్మాయిల్, భాస్కర్, రాజేష్, సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామీ కార్యకర్తలు సభ్యులు మెహబూబ్ భాషా, చాంద్ బాషా ఆబిద్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ ఫాతిమా, జిలాని భాష, నూర్జహాన్, బుష్రా, హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం అల్లిమడుగులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది. అక్కడి వలంటీర్లతో సహా గ్రామంలోని మొత్తం ఆదివారం బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన కుంచర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో వైసిపికి చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి బోగోలు మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 37, 39 వార్డులకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. 39వ వార్డులో జరిగిన ప్రచారం కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిరివెళ్ల ఉదయ భాస్కరరావు, మామిడి ఉమామహేశ్వరరావు, దొడ్ల వినోద్, కావూరి కళ్యాణ చక్రవర్తి, రామిరెడ్డి లక్ష్మణ, బుచ్చి మనోజ్, వీరేపల్లి రామిరెడ్డి, పొంగూరు అనిత, పాకాల వెంకట సుబ్బారావు, పోతూరి రామకృష్ణ, తదితరులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడన్న నమ్మకంతో టిడిపిలో చేరామన్నారు. ఎంఎల్ఎ ముఖ్య అనుచరుడు 37వ వార్డు వైసిపి నాయకుడు స్వర్ణాంధ్ర ఎంటర్ ప్రైజెస్ అధినేత, కాపు నేత బండారు మహేష్ నాయుడు, వైసిపిని వీడి టిడిపిలో చేరారు. కావలి అభివృద్ధి చెందాలంటే కావ్యక్రిష్ణారెడ్డితో సాధ్యమని, భారీ మెజారిటీతో కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించుకుంటామన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 20వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి భారీగా మహిళలు, యువత, క్రైస్తవ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. ఆదివారం టిడిపి కార్యాలయం లో 20వ వార్డు టిడిపి నాయకులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కావలి రూరల్ మండలం చలంచర్ల పంచాయతీ వైసిపి నుండి తెలుగుదేశం నాయకుడు గుర్రం సునీల్ ఆధ్వర్యంలో బండ్లమూడి మస్తాన్, బండ్ల మూడి మధు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 16వ వార్డు నుండి తుపాకుల సంజీవులు, తుపాకుల కమల్ కుమార్ వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావ్య క్రిష్ణారెడ్డిపై నమ్మకంతో పార్టీలో చేరామని, కావ్య గెలుపునకు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు.


కావలిలోని 20వ వార్డులో...


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై విజయవాడలో శనివారం బస్సు యాత్ర చేపడుతున్న ఆదరణను చూడలేక కుట్ర పూరితంగా కంటిపై దాడి చేయడాన్ని జిల్లా వైసిపి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం కావలి పట్టణంలోని ఎంఎల్ఎ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే ఎంఎల్ఎపై టిడిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి విధానం కాదని గుర్తు చేశారు. ఇన్‌ఛార్జి మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్ కుమార్ కుట్రపూరితంగా కుర్చీ ఎక్కావని అభివృద్ధి ఏమి చేయలేదని పేర్కొన్నారు. అమృత్ పథకంలో 90కోట్ల రూపాయలతో కేంద్ర నిధులతో వేసిన సిమెంట్ రోడ్లపై సిమెంట్ రోడ్లు వేసి నిధులను నిరుపయోగం చేశారని తెలిపారు. సంక్షేమ అభివృద్ధిని ఆకాంక్షించి 20కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఏరియా వైద్యశాలను, అర్బన్ హెల్త్ సెంటర్లను 30కోట్ల రూపాయలతో డెవలప్ చేశారన్నారు. ప్రతిపక్షాలు చేసిన పాపాలను సరిచేసి అభివృద్ధితో కావలి పట్టణాన్ని ఎంఎల్ఎ కనకపట్నం చేశారని తెలియజేశారు. 2500 కోట్ల రూపాయల సంక్షేమం, అభివృద్ధితో ప్రజలు ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గందం ప్రసన్నాంజనేయులు, వార్డు ఇన్‌ఛార్జి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామంలో వైసిపి అభ్యర్థుల గెలుపునకు మద్దతుగా ఆదివారం జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో వైసిపి యువ నాయకులు ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల జగనన్న పాలనలో సంక్షేమ కార్యక్రమాలు మళ్లీ ఇంటికే రావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని, ఎంఎల్ఎగా విక్రమ్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఓటర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కుమార్, నాయకులు హజరత్ నాయుడు, ప్రసాద్ నాయుడు, తోడేటి అశోక్, ఆది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : పరిపాలనలో సమర్థుడు అని దేశంలోనే చెప్పుకునే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కడదామని మండల వైసిపి నాయకులు ముల్లంగి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ టిడిపితో అభివృద్ధి శూన్యమని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో అభివృద్ధి సంక్షేమం సాధ్యమని తెలిపారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనకు దొరకడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ఇంటి వద్దకే ప్రభుత్వాన్ని అందించిన విధంగా జగన్ పరిపాలన ఉందన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి : కావలి 39వ వార్డు సంకులవారి తోటలోని రామాలయంలో పూజలు నిర్వహించి, ఆదివారం టిడిపి అభ్యర్థి కావ్యా క్రిష్ణా రెడ్డి తన ప్రచారం ప్రారంభిం చారు. బాణసంచా పేల్చి, సంబరాలు నిర్వహించారు.అభ్యర్థి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలు పంచుతూ ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ రాక్షస పాలన అంతమొందించడానికి, చంద్రబాబును సిఎంగా చేసుకోవాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఉన్న సంక్షేమ పథకాలతో పాటు చంద్రబాబు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తారని తెలిపారు. పెన్షన్‌ను పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి పంచాయతీలోని వెంకన్న పాలెం గ్రామంలో ఎస్‌సి, బిసి కాలనీల్లో టిడిపి ఆధ్వర్యంలో మహిళా శక్తి మణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను అందజేశారు. ప్రజా సేవకులైన ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను గెలిపించాలని ప్రార్థించారు. రెండు సంవత్సరాలు కాలంగా కాకర్ల ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ప్రజల ముంగిటికి తెచ్చి ఎంతో మందిని ఆదుకున్న ప్రజానేత కాకర్ల సురేష్‌ను గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ బొజ్జం వెంకటకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఉసా మాల్యాద్రి, జీర్రా పెద్ద వెంకారెడ్డి, నియోజకవర్గ బూత్ ఇన్‌ఛార్జి కొండలరావు, ఎస్‌సిసెల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి స్వర్ణ కొండయ్య, బాబు, వంగల్లు శీను, స్వర్ణ విజన్య, సగిలి అశోక్, తదితరులున్నారు.

సిఎంపై దాడి గర్హనీయం

ప్రజాశక్తి-సీతారామపురం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరురాజు తీవ్రంగా ఖండించారు. ఆదివారం సీతారామపురంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై దాడిని చంద్రబాబు నాయుడు సమర్థించడం ఆయన పతనానికి పునాది అని, ఇప్పటికే ప్రజల్లో టిడిపి కనుమరుగవుతుందనీ, జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన ఈ దాడితో ప్రజల్లో టిడిపి భూస్థాపితం అవుతుంద న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ ను చూసి ప్రతిపక్షాలు దాడులు చేయడం హేయమైన చర్యగా ఆయన భావించారు. ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యం లో ప్రజలు సహించరని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెప్పేట్లుగా రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకు న్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణమ రాజు, పబ్బులేటిపల్లి వైసిపి నాయకుడు పోరుమామిళ్ల చిన్న కాశయ్య, సీతారామ పురం సచివాలయం కన్వీనర్ మౌలాలి, వైసిపి యువ నాయకులు ప్రదీప్, శ్రీనాథ్, నవీన్, నాగార్జున తదితులున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై భౌతిక దాడులకు పాల్పడి ప్రజల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ ప్రభంజనాన్ని నియంత్రించ లేరని జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రెటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు హితవు పలికారు. ఆదివారం ఆయన సీతారాంపురంలో విలేకరులతో మాట్లా డుతూ మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర నిర్వహిస్తుండగా టిడిపి సానుభూతి పరులు రాళ్లతో ముఖ్యమంత్రిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి చర్యలు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు సిగ్గుపడడం సిగ్గుచేటని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయేది వైసిపి ప్రభుత్వమేనన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సిఎం జగన్‌కు ప్రజలలో పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక ఓటమి భయంతోనే సిఎం జగన్‌పై రాళ్ళ దాడిని చంద్రబాబునాయుడు చెప్పడం సిగ్గుచేటని నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు.

ఆదివారం ఉదయగిరి ఇంజమూరు మండలాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్న చంద్రబాబు ఆయన కూటమికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రజలు చూస్తూ ఊరుకుంటారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో జెడ్‌పి జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, ఉపసర్పంచ్ ముర్తుజా, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షంషీర్, గడ్డం హాజరత్త య్య, వింజమూరు నాయకులున్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : సిఎం జగన్మోహన్ రెడ్డిపై రాళ్లతో దాడి చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని పున్నూరులోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ముఖ్యమంత్రిపై దాడులు జరగడం గతంలో ఎప్పుడూ లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి బందిల వెంకట రమణయ్య, ఎంపిటిసి కరుణాకర్, కృష్ణ ప్రసాద్, అవినాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సు యాత్రకు రాష్ట్రంలో ప్రతి చోట ప్రజాభిమానం వెల్లువెత్తుతుండడంతో రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పని పిరికిపంద చర్యగా టిడిపి తెరవెనుక పాత్ర పోషించి ముఖ్యమంత్రి జగనన్నపై దాడికి ఉసుగల్పుతోందంటూ కావలి ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం కావలి నియోజకవర్గంలో తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

ప్రజాశక్తి
సోమవారం 15 ఏప్రిల్ 2024

పలుచోట్ల డాక్టర్ అంబేద్కర్ జయంతి



నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేతివత్తుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్‌లోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య మాట్లాడు తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, చేతివృత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అచ్చి తిరుపాలు, టి.హర్షవర్ధన్, జిల్లా నాయకులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దళితుల సూరీడుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గుర్తింపు పొందారని ప లువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం మండల ంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ అంబేద్కర్, బాబాసాహెబ్ అంబేద్క ర్‌గా ప్రసిద్ధి చెందారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను గౌరవిం చేందుకు, ఆయన జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన జరుపుకుం టామని తెలిపారు. మండలంలోని ఇస్క పాలెం సెంటర్లో ఉపాధ్యాయులు ఇంగిలాల బాలకృష్ణ, కోవెరపాలెంలో సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు, సౌత్ ఆము లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

విఎస్‌యులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా డా.బి ఆర్ అంబేద్కర్ కేంద్ర గ్రంథా లయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్ర హానికి పూలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా. ఆర్ ప్రభాకర్, డా. కె విద్యా ప్రభాకర్, డా. బి వి సుబ్బారెడ్డి, ఒబులాపతి, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, అధ్యపకేతర సిబ్బంది, ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని పుష్పాలను ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-అల్లూరు

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్లూరు పాత బస్టాండ్ అంబ ేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లుసాల్మన్ రాజు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహిం చారు. కార్యక్రమంలో కంటేపల్లి సింహాద్రి, పప్పు సుధాకర్, ముసలి నరేంద్ర, సాదేపల్లి దేవ సహాయం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి, మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇస్కపాలెం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికికి నివాళు లర్పించారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు.కోడూరు పంచాయతీ మహాలక్ష్మి పురం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి నారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కనుపూరు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిత్రప టానికి నివాళులు అర్పించి,కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనం తరం కాకి శివకుమార్ మాట్లాడుతూ కనుపూరు గ్రామ ప్రజలు సోదరభావంతో ఐక్యమ త్యంగా ఉండాలని, యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసు కోవాలన్నారు.



ప్రచారంలో కోవూరు టిడిపి అభ్యర్థి ప్రశాంతిరెడ్డి

యువతకు ఉపాధి కల్పిస్తాం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు మండలం ప్రచారంలో భాగంగా కోవూరుకు వచ్చిన టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ.. సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నేను మీ ఆడపడుచుగా మీ ముందుకు వచ్చాను.ఈ నియోజకవర్గం గత ఐదు సంవత్సరాల నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని కనీస అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఈ సారి రాష్ట్రంలో, కోవూరులో ప్రభుత్వం ఏర్పాటు చేసేది తెలుగుదేశం పార్టీనే అన్నారు.. ఇది కేవలం కోవూరు నియోజకవర్గ ప్రజల సహకారంతోనే సాధ్యం అవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వీధుల్లో లైట్లు వేయిస్తానన్నారు.ఈ గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తీర్చడానికి ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇప్పించి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామన్నారు..కోవూరులో యువత అధికంగా ఉన్నారని, వారిని సక్రమమైన మార్గంలో నడపాల్సిన అవసరం ఉందన్నారు.. స్థానికంగా కంపెనీలు తెస్తే.. యువతకు ఉపాధి లభించి వారి జీవితాలు మెరుగుపడతాయన్నారు. తప్పకుండా దీనిపై చర్యలు తీసుకుంటాంమన్నారు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుండి పలువురు టిడిపి కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో 31వ డివిజన్‌కు చెందిన షేక్ మస్తాన్, సయ్యద్ సలీం, షేక్ మహమూద్ షఫీ తదితరలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆపార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీని వీడి స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని మనస్ఫూర్తిగా అభినందించి సాదరంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు.

ప్రజాశక్తి-విడవలూరు

వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై త్వరలో జరగబోతున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేసుకోవాలనే ఆశయంతో కోవూరు మండలం, గమళ్లపాళెంకు చెందిన 50 కుటుంబాల వారు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు.



ప్రజాసేవే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజలకు మరింత సేవ చేసేందుకు పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు రాజకీయాల్లోకి వచ్చారని ప్రజల ఆశీర్వదించి గెలిపిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి నెల్లూరు సిటీని అద్భుతంగా తీర్చిదిద్దుతారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు నగరం 48వ డివిజన్ లో ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నాలుగు వేల రూపాయల పెన్షన్లు, మరెన్నో సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తామని ప్రజలకు సూచిం చారు నారాయణ, విపిఆర్‌లను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ నారాయణ, వి ,పి,ఆర్, ఏదో ఆశించి సంపాదించడానికో రాజకీ యాల్లోకి రాలేదని, తమ సొంత గడ్డ అయినా నెల్లూరును ఒక స్మార్ట్ సిటీ చేస్తారన్నారు. ప్రజలకు మంచి పనులు చేయాలన ఒక గొప్ప సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చారని, అలాంటి మంచి మనసున్న వ్యక్తులను గెలిపించు కోవడానికి నెల్లూరు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగర శాసనసభ్యులుగా పోటీచేస్తున్న పొంగూరు నారాయణను మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

అభివృద్ధి చేశారు..ఆదరించండి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి పరచడంతో పాటు నిరంతరం పొంగూరు నారాయణ ప్రజలకు సేవ చేశారని ఆదరించి గెలిపించాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె శరణి పేర్కొన్నారు.స్థానిక 10వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తన తండ్రి పొంగూరు నారాయణ పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని స్థానికులను కోరారు. పార్టీ



ప్రచారం చేస్తున్న నారాయణ కుమార్తె

డివిజన్ ఇన్‌ఛార్జ్ తిరుమల నాయుడు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు.ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగరం గతంలో తన తండ్రి, మాజీ మంత్రి నారాయణ అభివృద్ధి చేశారని తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, దోమల రహిత నగరాన్ని అందించాలన్న సంకల్పంతో నారాయణ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేసి 90శాతం పనులను పూర్తి చేశారన్నారు.మిగిలిన 10 శాతం పనులు వైసిపి ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే నెల్లూరు నగరం నేడు దోమల రహిత నగరంగా ఉండేదన్నారు.దేశ విదేశాల్లో తిరిగి సరికొత్త టెక్నాలజీతో 47 వేల టిడ్కో ఇళ్లను నిర్మిం చారన్నారు.ఆయా ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం రావడంతో గత నాలుగేళ్లుగా లబ్ధిదా రులకు అందించకుండా పాడు బడిన గృహాలుగా మార్చారని ఆరోపించారు.

ఆదరించండి..సేవకుడిలా పని చేస్తా..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

గిరిజన బిడ్డగా.. పేదవాడిగా..కోవూరు స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా..ఆదరించి గెలిపిం చండి. మీ ఇంటి బిడ్డలా సేవ కుడిలా సేవలం దిస్తానని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోవూరు నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కోవూరు శాసన సభకు పోటీ చేస్తున్నారు. నెల్లూరులోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన గిరిజన సంఘ నాయకులతో కలిసి ఈ



అభివాదం చేస్తున్న దృశ్యం

విషయాన్ని ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించానన్నారు. ఈ నెల 25 వతేదీన జరిగే నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా చైర్మన్ రాపూరు కష్ణయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళి, ప్రధాన కార్యదర్శి మాకని రవీంద్ర, జిల్లా కార్యవర్గ నాయకులు తీరువీధి సతీష్, యల్లంపల్లి రమేష్, చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి, చల్లంచర్ల కలుగోలమ్మ, నాయకులు పాల్గొన్నారు.



వలంటీర్లను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఏ ప్రసన్న

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-విడవలూరు

పేద ప్రజలకు మద్దతుగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలనే ఆశయంతో కోవూరు నియోజక వర్గంలోని, విడవలూరు మండలంలోని చౌకచర్ల పంచాయతీకి సంబంధించిన 13 మంది, కోవూరు మండలం పాటూరు పంచాయతీకి సంబంధించిన 17 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయానికి మద్దతుగా వైసిపి పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు పట్టణ పరిధిలోని కోనేటి కయ్యులులో ఆదివారం పార్ల మెంట్ అభ్యర్థి వేణుంబాలక విజయసాయి రెడ్డి, కోవూరు శాసన సభ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు శివుని నారసింహ రెడ్డి, కొండా వేంకటేశ్వర రావు, మడపర్తి మల్లి, షేక్ ఇబ్రహీం, పెంచల్ రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



నిర్వహకులను అభినందిస్తున్న ఎంఎల్ఎ మానుగుంట

రక్తదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు

అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని ఎంఎల్ఎ మానుగుంట మహీదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో అంబేద్కర్ జయంతి జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తి దాయకంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. కందుకూరు ఏరియా వైద్యశాల సూపరిండెంట్ శకుంతల సూచన మేరకు సిబ్బంది సహకారంతో రక్తదాన శిబిరం ప్రారంభించామని అందుకు కషిచేసిన వైద్య సిబ్బందికి, డా.శకుంతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సజావుద్దీన్ రక్తదాన శిబిరం విభాగం మెడికల్ ఆఫీసర్ సుకుమార్, రామారావు, కానిస్టేబుల్ శ్రీనివాసులు, రెడ్ క్రాస్ ఇండియన్ వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఉన్నారు.

లౌకికతత్వాన్ని కాపాడుకోవాలి

మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి -నెల్లూరు :లౌకికతత్వాన్ని కాపాడుకోవాలి ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ అధ్యక్షతన వహించారు. తొలుత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆవాజ్ రంజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరించారు. మాజీ శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రంజాన్ ప్రత్యేక సంచిక ద్వారా మైనారిటీ సమస్యలను ప్రజల ద్రుష్టి కి తీసుకు వచ్చారన్నారు. నేటి సమాజంలో హిందు, ముస్లిముల ఐక్యత అవసరమన్నారు. చిన్న చిన్న సమస్యలను అవకాశంగా తీసుకొని ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు కొన్ని పార్టీలు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ ప్రయ త్నాలను తిప్పికొట్టాలన్నారు. రిట్కెర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాజా రసూల్ మాట్లాడుతూ ముస్లిం సమాజంకి అభివద్ధి కి ఆమడ దూరంలో ఉన్నారని వారి అభివద్ధి పథంలోకి తెచ్చేందుకు ఆవాజ్ కృషి చేయడం మంచి పరిణామం అన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ జిల్లాలో సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని రాబోయే రోజుల్లో అలాగే చేస్తామని రంజాన్ ప్రత్యేక సంచిక కు ప్రకటనలు ఇచ్చి సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆవాజ్ జిల్లా కమిటి సభ్యులు షేక్ రియాజ్, ఎస్ ఎం భాష, షేక్ రియాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య ఉన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రానికి తీరని నష్టం : ఇంటూరి



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

ఒక నియంత పాలనలో రాష్ట్రం నష్టపోతుందని, రాజధాని లేకుండా చేయడమే కాక ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టారని కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. హైదరాబాద్ లో స్థిరపడ్డ నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఓటర్ల ఆత్మీయ సమ్మేళన సమావేశం టిడిపి కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, హైదరాబాద్ మియాపూర్‌లోని నైరైన్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో పాటు కందుకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ , ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇంకా పలువురు నాయకులు హాజరయ్యారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన కందుకూరు నుంచి హైదరాబాద్‌కు వలసవచ్చి ఎన్నో కష్టాలు పడుతూ కొన్ని వేలమంది బతుకుతున్నారనాన్రు. అదే మన ప్రాంతంలో ఉపాధి, ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటే ఇంత దూరం వచ్చే వాళ్లుకాదన్నారు. 2014 ఎన్నికల తర్వాత చంద్రబాబు రాష్ట్రాన్ని ఎంతో అభివద్ధి చేశారన్నారు. రాజధాని ప్రాంతాన్ని నిర్వీర్యం చేయడంతో వలసలు వెళ్లక తప్పడం లేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజల చూపంతా చంద్రబాబు వైపే ఉందన్నారు. ఈ రెండేళ్లు తనకు సహాయ సహకారాలు అందించినట్లుగానే ఎన్నికల్లో విజయానికిసహకరిం చాలన్నారు. . ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కూడా అత్యధిక మెజారిటీతో కందుకూరు నియోజకవర్గానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, భవన నిర్మాణ రంగ కార్మికులు ఉన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి



ఎస్‌పి కార్యాలయంలో...

నెల్లూరు : అంబేద్కర్ జయంతి సందర్భంగా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వి ఆర్ సి సెంటర్ లో అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళు లర్పించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, అశోక్, భాగ్యమ్మ, కొండమ్మ, లోకేష్, శీను, సురేంద్ర పాల్గొన్నారు. బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు మణి సుబ్బు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్వ శిక్ష అభియాన్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్,డిఎస్ఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ మాట్లాడారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సూపరిండెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ ,నూకలపాటి రమణయ్య ఉన్నారు.

ఎన్‌జిఓ భవన్‌లో :డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఎన్‌జిఓ భవన్‌లో ఘనంగా నిర్వహిం చారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు వెంకటస్వామి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల నివాళి అర్పించారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రామకష్ణా, ఉపాధ్యక్షులు డి కృష్ణం రాజు,ఎస్.శ్రీధర్,సంయుక్త కార్యదర్శులు కే. రాజేంద్రప్రసాద్, సువర్ణ,నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకష్ణా రెడ్డి,డీ ఈ సీ మెంబెర్ ఎం చెంచయ్య, సతీష్,ఓబులేసు, మురళి, రెహమాన్,రంగనాథ బాబు,ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో : ఎస్‌పి కార్యాల యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరు బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకోని ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో : నగరంలో అంబేద్కర్ 133వ జయంతిని డివై ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహా నగరంలోని విఆర్‌సి సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళ్లు అరిపించారు అనంతరం నరసింహా అంబేద్కర్ సేవలను కొనియాడారు. డివైఎఫ్ఐ సభ్యులు శ్రీకాంత్ జగదీష్ సురేంద్ర ఉన్నారు.

యుటిఎఫ్ కార్యాలయంలో : నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తొలుత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ . నవ కోటేశ్వరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి జివి. చలపతి శర్మ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోశాధికారి ఎ మురళీధర్ రావు అధ్యక్షత వహించాడు. రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు గారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ప్రజాస్వామ్య విలువలను లౌకిక విధానాన్ని కాపాడుకోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ మాట్లాడుతూ సమాజంలోని అసమాన తలను తొలగించుటకు అంబేద్కర్ విశేష కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బి శ్రీదేవి ,జిల్లా కార్యదర్శి ఎన్. మధుసూదన్ రావు,ఈ .బాల రాఘవయ్య , ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఈవి. నారాయణ, నెల్లూరు ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,వి. శ్రీనివాసులు , ఎస్‌కె.రియాజ్ అహ్మద్, ఎస్. సుబ్రహ్మణ్యం అమర్నాథ్, శశి కుమార్, కల్చరల్ కమిటీ జిల్లా కన్వీనర్ బి.పార్వతీశం ఉన్నారు.

ప్రపంచ మేధావి అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు



మున్సిపల్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో..

పేర్కొన్నారు. ఆదివారం, డైకస్ రోడ్ లోని రూడ్స్ కార్యాలయం నందు సి.పి అండ్ పీ.హెచ్.పీ. వెల్ఫేర్ అసోస యేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి లో ఆయనమాట్లాడారు. పి. హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ ఉన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ కృషి : సిపిఎం



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని, ఆదివారం నగరంలోని వి ఆర్ సి కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అటువంటి రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్నబిజెపి కుట్రలు, కుయుక్తులు పన్నుతుందని విమర్శించారు. ప్రజలు రానున్న ప్రమాదాన్ని పసిగట్టి డాక్టర్ బాబాసాహెబ్ డి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాని ఆయన పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు,నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, పి.సూర్యనారాయణ, మహిళా నాయకురాలు కత్తి పద్మ పాల్గొన్నారు.

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నగరంలోని విఆర్‌సి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రూరల్ సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా లను కొనసాగి స్తామని భారత రాజ్యాంగాన్ని కాపాడు కుందామని, ప్రభుత్వ సంస్థలను కాపా డుకుం దామని, ప్రైవేట్ కరణ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని ప్రజానీకానికి పిలుపు నిచ్చారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నందిపాటి మాలకొండయ్య ,ఆటో వర్కర్స్ యూనియన్ రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ ,అధ్యక్షులు కె.శ్యామసన్ .నాయకులు వెంకీ. సుధాకర్ .లవన్ కుమార్ .చందు పాల్గొన్నారు.

సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో.. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్ కాలేజ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వ రరావు మాట్లాడారు.సిఐటియు నగర అధ్యక్షులు ఎ శ్రీనివాసులు, నగర్ ఆఫీస్ బేరర్స్ మూలం ప్రసాద్, వేణు, అశోక్ పాల్గొన్నారు.



కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

కెవిపిఎస్ ఆధ్వర్యంలో : బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ రఘురామయ్య, ఆలూరి తిరుపాలు మాట్లాడారు. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం, తన జీవితం చివరి వరకు పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి సుధీర్ నాయకులు అల్లాడి గోపాల్, శ్రీపతి వెంకయ్య, గుంటి నాగరాజు, దారా శివయ్య, ఈశ్వరయ్య ఏడుకొండలు ఉన్నారు.